

ఆకవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



పెదారికట్ల విద్యార్థిని అభినందిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు



గిద్దలూరులో 593 మార్కులు సాధించిన ఖుషీని సన్మానిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

పదిలో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

గిద్దలూరు రూరల్: పదో తరగతి పరీక్షల్లో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచి ప్రభంజనం సృష్టించారు. పాఠశాలలో చదువుతున్న ఎం.ఖుషీ అనే విద్యార్థిని 593 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. కె.కరిష్మా 591 మార్కులు సాధించింది. పాఠశాలలో మొత్తం 189 మంది పరీక్షలు రాయగా అందులో 165 మంది ఉత్తీర్ణత పొందారు. ఈ సందర్భంగా మొదటి స్థానం దక్కించుకున్న ఖుషిని, ఆమె తల్లి సుజాతను ఎంఈఓ నాగభూషణ్‌రెడ్డితో పాటుగా పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించి సత్కరించారు. ముండ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎస్.అనుదీపికకు 564 మార్కులు వచ్చాయి. పట్టణంలోని సూర్యవిద్యానికేతన్ స్కూల్‌కు, విశ్వభారతిస్కూల్, అరుణోదయ స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భారతి, సుభాన్‌ఖాన్, శోభన్, తదితరులు పాల్గొన్నారు.

బేస్తవారిపేటలో..

బేస్తవారిపేట: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక యశ్వంత్ హైస్కూల్ విద్యార్థిని కంకర చందన 596 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచిందని, బీ మానిషా 590 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనపరిచిందని ప్రిన్సిపాల్ కే గౌరికృష్ణారెడ్డి తెలిపారు. కావ్య హైస్కూల్ విద్యార్థి సీహెచ్ వైష్ణవి 592 మార్కులు సాధించింది. పందిళ్లపల్లె జెడ్పీహెచ్‌ఎస్‌లో 21 మంది విద్యార్థులకు 19 మంది ఉత్తీర్ణత సాధించారు. బీ మంజులత 560, కే కొండలరావ్ 544 మార్కులు సాధించారు. పూసలపాడు జెడ్పీహెచ్‌ఎస్‌లో 17 మంది విద్యార్థుల్లో 15 మంది ఉత్తీర్ణులయ్యారు. జీ కీర్తన 544, ఎంబీ హర్షవర్ధన్ రెడ్డి 497 మార్కులు, బేస్తవారిపేట జెడ్పీహెచ్‌ఎస్‌లో 92 మందికి 72 మంది ఉత్తీర్ణత సాధించారు. ఏ సిద్దయ్య 570, పీ తేజాదీపు 549, జెడ్పీ బాలికల హైస్కూల్ 89కు 69 మంది విద్యార్థులు ఉత్తీర్ణత, పీ విజిత 562, పీ మౌనిక 545, డీ జస్విత 545, పిటికాయగుళ్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో 33లో 26 మంది ఉత్తీర్ణత, కే చర్మి 522, సీహెచ్ కవిత 518 మార్కులు సాధించారు. కొత్తపేట జెడ్పీహెచ్‌ఎస్‌లో 32 మందిలో 27 ఉత్తీర్ణత సాధించారు. షేక్ అలియాఅర్పిన్ 526, ఎం అజయ్‌కుమార్ 504, గలిజేరుగుళ్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో 74 మందిలో 56 మంది ఉత్తీర్ణులయ్యారు. జీ తిరుమల నారాయణ 571, జీ ఆకాష్ 550, కేజీబీవీ పాఠశాలలో 37 మందిలో 32 మంది ఉత్తీర్ణత, ఎస్ స్వాతి 550, పీ లావణ్య 527 మార్కులు సాధించారు.

సత్తాచాటిన కంభం విద్యార్థులు

కంభం: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కంభం విద్యార్థులు సత్తాచాటారు. గౌతమి హైస్కూల్ విద్యార్థినులు కె.లక్ష్మీ కావ్య 595 మార్కులు, సీహెచ్ చందనా భారతి 593 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ చేగిరెడ్డి రామభూపాల్ రెడ్డి తెలిపారు. వాసవీ విద్యానికేతన్‌లో ఎస్ రామకృష్ణ 594, పీ రక్షిత 593, బీ రామచరణ్ 593, జె వెంకట నాగ ఉమామహేశ్వర్ 593 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ గోళ్ల సుబ్బరత్నం తెలిపారు. ఆల్ఫాహైస్కూల్ విద్యార్థులు ఎస్ తేజశ్వర్ 596, ఎ.హరిణి 595, సీహెచ్ సౌజన్య 595, కె.గురునాగ భవ్యశ్రీ 595, పీవీ పూర్విక 594, షేక్ మోహిసిన 594 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రితీష్ నాయర్ తెలిపారు.



ఎస్.తేజశ్వర్ (596)



యన్ రామకృష్ణ (594)



డి.నాగశ్రీ (591)



హాసిని (590)



మౌనిషా (590)



రాజేశ్వరి (584)



జివి గోపి (584)



కె.కవిత (581)



వై.శ్యామ్ పవన్ (574)

సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు:
మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో కె.కవిత 581, షేక్ సుహాన 578, కె.సుశ్మిత 578, షేక్ నూర్జహాన్ 576, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కె.జయబాబు 556, భరత్ కుమార్ 554, జంగంగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంతోష్ రాజు 553, ఎల్‌కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ అరవింద్ 558, చైతన్య కుమార్ 531, పెద్దనల్ల కాల్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యన్ శివనందిని 542, తురిమెళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షేక్ సుహాన 543, కంభం గురుకుల పాఠశాలలో ఎస్ సంగీత 555, ఎ మహిమాన్విత 543, వి.విజయలక్ష్మి 538 మార్కులు సాధించి సత్తాచాటారు.

రాచర్లలో..

రాచర్ల: మండలంలో 423 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా వారిలో 348 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఆకవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన బచ్చిగారి లక్ష్మీ ప్రియ 593 మార్కులు సాధించి మొదటి స్థానంలో, స్పందన హైస్కూల్ చెందిన జి.వి.లయ 586 సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. అదే పాఠశాలకు చెందిన షేక్.మహమ్మద్ ఆరీఫ్ 578, కె.ధరణి 578 మార్కులు సాధించింది. ఆకవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 33 మందికి గాను అందరూ ఉత్తీర్ణులై నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. చోళ్లవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 26 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఆ పాఠశాలలో పద్మిని 559 మార్కులు సాధించింది. ఆకవీడు, చోళ్లవీడు జెడ్పీ హైస్కూల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులు ఎంఈవోలు వారణాసి గిరిధరశర్మ, కోటేశ్వరరావు అభినందించారు.

పది ఫలితాలలో గురుకుల పాఠశాల ప్రతిభ

అర్ధవీడు: పదో తరగతి ఫలితాల్లో స్థానిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ బండి బలరామిరెడ్డి తెలిపారు. పరీక్షలకు 75 మంది హాజరవగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. వారిలో 74 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కాగా ఒకరు ద్వితీయ శ్రేణిలో పాసైనట్లు చెప్పారు.

మార్కాపురం టౌన్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని వివిధ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. స్థానిక జీఎంఆర్ స్కూల్ విద్యార్థులైన జీవీ గోపి 584, వై.శ్యాం పవన్ 574, కె.యశ్వంత్ 567, సీహెచ్ మానస 562, లిఖిత 561 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ జి.మల్లికార్జునరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జి.స్వప్న తెలిపారు. ఎం.శ్రీను, ఎల్.తిరుపతమ్మ, ఎండీ అన్సర్, ఆర్.నందిని, సీహెచ్ డెన్నీ బాబులు కూడా మంచి మార్కులు సాధించినట్లు తెలిపారు. నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఓంసాయి వికాస్ విద్యానికేతన్ విద్యార్థులు 35 మంది పరీక్షకు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ పీవీ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ వై.చలమయ్య తెలిపారు. ఎం.హాసిని 590, వి.రాజేశ్వరి 584, ఎ.లిఖిత శ్రీ 580, ఎ.జాహ్నవి 577, ఎస్‌కే కౌసర్ 577, పి. సమీర్ ఖాన్ 575 మార్కులు సాధించినట్లు తెలిపారు. వీరితో పాటు హేమా గోపిరెడ్డి, సమీర, శ్రావణి, గోపాల్‌రెడ్డి, సుజిత కూడా మంచి మార్కులు సాధించారని తెలిపారు. సాయిబాలాజీ హైస్కూల్ విద్యార్థులు బి.నాగశ్రీ 595 మార్కులు, పి.నవ్యశ్రీ 594 మార్కులు, ఎం.హేమలత 593 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. శ్రీ సాయి చైతన్య హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్, సెక్రటరీ ఎం.శ్రీనివాసరావు కరస్పాండెంట్ ఎం. చంద్రశేఖర్ తెలిపారు. జి.కౌసల్యబాయి 594 మార్కులు, డి.నాగశ్రీ 591 మార్కులు, ఎ.జయరాం 574, పి.లోహిత 564 మార్కులు సాధించారని, ఇంకా గౌతమ్, దివ్య, ప్రసన్న లక్ష్మి, దీపిక, దేవి హర్షిణి, అఖిల, హుస్సేన్‌బాషా, కల్యాణి, ప్రసాద్, మేఘన్‌కుమార్, సాత్విక, జగదీష్, సాత్విక్, నందిని, అరుణ్‌కుమార్, హేమంత్‌నాయక్, పోల్‌చంద్, కాశీంసా, ప్రసన్న కూడా మంచి మార్కులు సాధించినట్లు తెలిపారు.

పొదిలి రూరల్: పదో తరగతి ఫలితాల్లో భాగంగా పొదిలి మండలంలోని 5 ప్రభుత్వ పాఠశాలలో సాధారణ ఫలితాలు వచ్చాయి. అందులో పొదిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్‌కే ఫజిల్ అత్యధికంగా 575 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా బాలురు ఉన్నత పాఠశాలలో ఎస్‌కే నఫీస్‌కు 552, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి వైష్ణవి 551, ఉప్పలపాడు విద్యార్థి మహాలక్ష్మి 546 మార్కులు, కేజీబీవి విద్యార్థిని సుమతి 528 మార్కులు సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మొత్తం 78 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 49 విద్యార్థులు పాస్ అయ్యారు. ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో 198 మంది పరీక్ష రాయగా 105 మంది విద్యార్థులు విజయం సాధించారు. బాలికల ఉన్నత పాఠశాలలో 103 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 78 మంది మాత్రమే పాసయ్యారు. ఉప్పలపాడు ఉన్నత పాఠశాలలో 48 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా కేవలం 18 మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ పాఠశాలలో 36 మంది పరీక్షలు రాయగా 28 విద్యార్థులు విజయం సాధించారని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

కొమరోలులో..

కొమరోలు: మండలంలోని పలు పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు సత్తా చాటారు. కొమరోలులోని సర్వైట్ ఇంగ్లిషు మీడియం పాఠశాలలో చదువుతున్న హర్షిత 581 మార్కులు సాధించి మండల స్థాయి ప్రథమ స్థానంలో నిలిచింది. ఎస్‌బీఏన్‌ఆర్‌ఎం పాఠశాలలో షేక్ తహసిన్ 575 మార్కులు సాధింట్లు కరస్పాండెంట్ బండుగుల నారాయణమ్మ తెలిపారు. బి.వసంత్‌కుమార్ 574 మార్కులు సాధించగా వీరందరినీ ఉపాధ్యాయులు అభినందించారు. కొమరోలులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కరీష్మా బేగం 557 మార్కులు సాధించగా ప్రధానోపాధ్యాయులు కాశయ్య అభినందించారు.

తర్లుపాడు: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు సత్తా చాటారు. కలుజువ్వలపాడు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ముత్తూరి అశ్లేష 589 మార్కులతో మండలం మొదటి స్థానంలో నిలవగా చెన్నారెడ్డిపల్లి జెడ్పీ పాఠశాలకు చెందిన గోగిరెడ్డి వెంకట నీల 585 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు. ఇదే పాఠశాలకు చెందిన కొట్టం శశిప్రియ 577 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. నాగెళ్లముడుపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మీర్జపేట జిల్లా పరిషత్ పాఠశాలలో 565 మార్కులు సాధించి ఆర్.ప్రవళిక మొదటి స్థానంలో నిలిచారు. మండలంలో మొత్తం 396 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 326 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 82.32 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ డి.సుజాత తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు.

కొనకనమిట్ల: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో 87 శాతం ఉత్తీర్ణత సాధించారు. 440 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 384 మంది మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించటం విశేషం. పెదారికట్ల జెడ్పీ పాఠశాల విద్యార్థి పి.మహేంద్ర 584 మార్కులు సాధించి మండల ఫస్ట్ స్థానంలో నిలిచాడు. గొట్లగట్టు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.పద్మ 583 మార్కులతో రెండో స్థానం, వై.జ్యోతి 579 మార్కులతో 3వ స్థానంలో నిలిచారు.మంచి మార్కులతో మండల ఫస్ట్, సెకండ్, థర్డ్ స్థానాల్లో నిలిచిన పెదారికట్ల, గొట్లగట్టు జెడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు మహేంద్ర,పద్మ, జ్యోతిలను ఎంఈఓలు బరిగె నరసింహారావు, ఎస్‌కే డాంగేషరీఫ్, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు నరసింహారావు, విజయలక్ష్మిలు ప్రత్యేకంగా అభినందించారు. గొట్లగట్టు కేజీబీవీ విద్యార్థులు, వెలుగొండ గురుకుల పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించటంపై ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు రాఘవ సురేఖ, వెంకటేశ్వరరావులు సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

మార్కాపురం టౌన్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మార్కాపురం మండలం మిట్టమీదిపల్లి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని సాత్విక 591 మార్కులు సాధించి మండల స్థాయిలో మొదటి స్థానం సాధించిందని ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తెలిపారు. ద్వితీయ స్థానం కూడా తమ స్కూల్‌కు చెందిన సుఫియన్ 588 మార్కులు సాధించిందని తెలిపారు. మొత్తం 76 మంది విద్యార్థులకు 76 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇందులో 72 మంది విద్యార్థులు ఫస్టుక్లాసు సాధించగా నలుగురు విద్యార్థులు సెకండ్ క్లాసులో పాసైనట్లు చెప్పారు. మార్కాపురం పట్టణం జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో 278 మంది విద్యార్థినులు హాజరుకాగా 251 మంది ఉత్తీర్ణత సాధించారని, ఇందులో వైవీటి చంద్రిక 590 మార్కులు సాధించిందని హెచ్‌ఎం ఈ. శ్రీదేవి తెలిపారు. మార్కాపురం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి సీహెచ్ శ్రీహర్షసాయి 582 మార్కులు సాధించారని హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలో మొత్తం 1318 మంది విద్యార్థులు హాజరుకాగా 1175 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ రాందాస్‌నాయక్ తెలిపారు. మిట్టమీదిపల్లి మోడల్ స్కూల్, రాయవరంలోని మహాత్మాజ్యోతిబా పూలే పాఠశాల నూరు శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

మార్కాపురం టౌన్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మార్కాపురం మండలం మిట్టమీదిపల్లి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని సాత్విక 591 మార్కులు సాధించి మండల స్థాయిలో మొదటి స్థానం సాధించిందని ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తెలిపారు. ద్వితీయ స్థానం కూడా తమ స్కూల్‌కు చెందిన సుఫియన్ 588 మార్కులు సాధించిందని పేర్కొన్నారు. మొత్తం 76 మంది విద్యార్థులకు 76 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇందులో 72 మంది విద్యార్థులు ఫస్టుక్లాసు సాధించగా నలుగురు విద్యార్థులు సెకండ్ క్లాసులో పాసైనట్లు తెలిపారు.

మార్కాపురం పట్టణం జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో 278 మంది విద్యార్థినులు హాజరుకాగా 251 మంది ఉత్తీర్ణత సాధించారని, ఇందులో వైవీటి చంద్రిక 590 మార్కులు సాధించిందని హెచ్‌ఎం ఈ.శ్రీదేవి తెలిపారు. మార్కాపురం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి సీహెచ్ శ్రీహర్షసాయి 582 మార్కులు సాధించారని హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలో మొత్తం 1318 మంది విద్యార్థులు హాజరుకాగా 1175 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ రాందాస్‌నాయక్ తెలిపారు. మిట్టమీదిపల్లి మోడల్ స్కూల్, రాయవరంలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల నూరు శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు.



మార్కాపురం పట్టణంలో బాలికోన్నత పాఠశాల విద్యార్థినుల విజయోత్సవ ర్యాలీ



కొమరోలు : పదో తరగతి విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సంక్షిప్తంగా

వక్ఫ్ చట్టంపై అపోహలు వద్దు



కరపత్రాలు విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు

మార్కాపురం: వక్ఫ్ సవరణ చట్టంపై ముస్లింలు అపోహలు పెట్టుకోవద్దని బీజేపీ ఇన్‌చార్జి పీవీ కృష్ణారావు తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయంలో వక్ఫ్ సవరణ చట్టం 2025పై కరపత్రాలు విడుదల చేశారు. ఈ సవరణ చట్టం విషయంలో ముస్లింలకున్న అనుమానాలను నివృతి చేసేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పి.ఆంజనేయులు, మైనార్టీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ షబానా, శాసనాల సరోజినీ, బొంతల కృష్ణ, డి. చంద్రశేఖర్, చిన్నయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



మాట్లాడుతున్న గోపాల్‌రెడ్డి

మార్కాపురం: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నామని మండలంలోని దరిమడుగు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం టి.ఎర్రయ్య అన్నారు. బుధవారం రాత్రి పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ గౌతమి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని సూచించారు. క్వాలిటీ ఎడ్యుకేషన్, మధ్యాహ్న భోజనం తదితర పథకాలన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్నాయని హైస్కూల్ హెచ్‌ఎం తిరుపతిరెడ్డి అన్నారు. రిటైర్డు హెచ్‌ఎం బి.రామయ్య పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

రాచర్ల: తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీడీవో ఎస్.వెంకటరామిరెడ్డి అన్నారు. మండలంలోని కాలువపల్లె పంచాయతీ పరిధిలోని గంగంపల్లె గ్రామంలో తాగునీటి సమస్యపై ఆరా తీశారు. వాటర్‌ట్యాంకు సమీపంలో పైపు లైను దెబ్బతినగా వెంటనే మరమ్మతులు చేసి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అంతేకాక కాలువపల్లె గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఓఆర్డీ వెంకటేష్ పాల్గొన్నారు.

నేడు మస్తాన్‌వలి స్వామి ఉరుసు మహోత్సవం



రంగులతో ముస్తాబైన మస్తాన్‌వలి స్వామి దర్గా

రాచర్ల: మండలంలోని అనుమలవీడు గ్రామంలో మస్తాన్‌వలి స్వామి ఉరుసు మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లుగా దర్గా నిర్వాహకుడు రావిపాటి ఖాజానాయబ్ రసూల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం గంధం, శుక్రవారం ఉరుసు నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. అదే రోజు రాత్రి 8 గంటలకు మస్తాన్‌వలి స్వామి దర్గా వద్ద అన్నసంతర్పణ నిర్వహించనున్నారు.

ఇరిగేషన్ డీఈగా రామారావు



డీఈని సన్మానిస్తున్న సిబ్బంది

గిద్దలూరు రూరల్: గిద్దలూరు ఇరిగేషన్ డీఈగా సీహెచ్.రామారావు బుధవారం స్థానిక ఇరిగేషన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. గతంలో కనిగిరి డీఈ జయరామయ్య ఇక్కడ ఇన్‌చార్జ్ డీఈగా పనిచేశారు. ప్రభుత్వం ఇటీవల సీహెచ్.రామారావును రెగ్యులర్ డీఈగా నియమించింది. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఈశ్వరరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ బొర్రా రాజశేఖర్, శ్రీనివాసరెడ్డి, అబ్రహం, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుడిని పరామర్శించిన కేపీ



వెంకటేశ్వరరెడ్డిని పరామర్శిస్తున్న కేపీ నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: పట్టణంలోని రాజానగర్‌లో నివాసం ఉంటున్న వైఎస్సార్ సీపీ యువ నాయకుడు గోడి వెంకటేశ్వరరెడ్డి తల్లి రామలక్ష్మమ్మ ఇటీవల మృతి చెందడంతో గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కె.పి. నాగార్జునరెడ్డి బుధవారం ఆయన నివాస గృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరెడ్డితో పాటుగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు మానం బాలిరెడ్డి, చేరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, యర్రం వెంకటరామిరెడ్డి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, పోలేపల్లె శివ, తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన నారాయణరెడ్డి

పొదిలి రూరల్: పొదిలి నగర పంచాయతీ నూతన కమిషనర్‌గా కేఎల్‌ఎన్ నారాయణరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కర్నూలు నుంచి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ కమిషనర్‌గా పని చేసిన శ్రీనివాసులు నరసారావుపేట బదిలీపై వెళ్లారు.

చలివేంద్రం ప్రారంభం

కొనకనమిట్ల: వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండలంలోని పెదారికట్లలో బుధవారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య సేవా స్ఫూర్తితో మజ్జిగ, మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామానికి చెందిన చెన్నుబోయిన వెంకటేశ్వర్లు, సాయిన రసమ్మ దంపతులు సహకారంతో ఏర్పాటు చేసి మంచినీటి చలివేంద్రాన్ని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.రమేష్ ప్రారంభించారు. పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో చిన్న హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న చెన్నుబోయిన వెంకటేశ్వర్లు, సాయి నరసమ్మ దంపతులు ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించటం అభినందనీయమన్నారు. వేసవి ముగిసే వరకు చలివేంద్రం కొనసాగుతుందని నిర్వాహకులు వెంకటేశ్వర్లు, సాయినరసమ్మ అన్నారు. సీఐటీయూ నాయకులు పి.బాలనరసయ్య, ఏ.శ్రీనివాసులు, నర్రా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హిందూ సంఘాల కొవ్వొత్తుల ర్యాలీ



కిట్స్ కళాశాలలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

మార్కాపురం: జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ పట్టణంలో బుధవారం రాత్రి హిందూ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని నాలుగు మాడ వీధుల్లో జరిగిన ర్యాలీలో నాయకులు శ్రీధర సాయిసుబ్బారావు, శాసనాల సరోజిని, లావణ్య, మద్దెల లక్ష్మి, వీరారావు మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అన్నారు. 27 మంది పర్యాటకుల ప్రాణాలు తీశారని, ఇది అనాగరిక చర్య అన్నారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని, ప్రభుత్వం తీసుకునే కఠిన చర్యలకు అందరూ మద్దతివ్వాలని కోరారు. అనంతరం ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ యువ మోర్చ రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవీ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న కశ్మీర్‌లో ఉగ్రవాదులు దాడులు చేయడం పిరికిపంద చర్య అన్నారు. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

ఉగ్రవాదుల దాడిపై సర్వత్రా నిరసన

మార్కాపురం: జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ప్రాణాలు కోల్పోయిన వారికి పలువురు సంతాపం తెలిపారు. స్థానిక కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఉగ్రదాడిలో మృతి చెందిన కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ వారి ఆత్మలకు శాంతి చేకూరాలని విద్యార్థులు మౌనం పాటించారు. ప్రతి ఒక్కరూ ఈ సంఘటనను ఖండించాలని, ప్రభుత్వం ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని కళాశాల సిబ్బంది, పీఓ అనీల్‌కుమార్ కోరారు.

బీజేపీ నేతల ఖండన

ఉగ్రదాడిని ఖండిస్తున్నట్లు బీజేపీ ఇన్‌చార్జి పీవీ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. దాడిలో చనిపోయిన 27 మంది పర్యాటకులకు సంతాపం తెలుపుతున్నామని, ఉగ్రవాదంపై పోరాడుతున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు.



కొవ్వొత్తుల ర్యాలీలో హిందూ సంఘాల నాయకులు

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేద్దాం



కార్యకర్తలతో మాట్లాడుతున్న కేపీ.నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: గిద్దలూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేసేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని గిద్దలూరు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కేపీ.నాగార్జునరెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రజల హృదయాల్లో వైఎస్సార్ సీపీకి సుస్థిర స్థానం ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తను ఎప్పటికీ మరిచిపోమన్నారు. కార్యకర్తల సమస్యలను తెలుసుకుని వారికి అండగా నిలబడేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మానం బాలిరెడ్డి, సీఆర్‌ఐ మురళి, యర్రం వెంకటరామిరెడ్డి, స్వామిరంగారెడ్డి, పోలేపల్లె శివ, చేరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, కాశయ్య, నూర్‌బాష, తదితరులు పాల్గొన్నారు.